



19 వ వసంతంలోకి ...


నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

సోమవారం 5 జనవరి 2026




## ప్రభుత్వ భూమిని కాజేసిన

# భూ బకాసురుడు

- మామూళ్ల మత్తులో రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖలు
- విచారణ చేపట్టాలని పిజిఆర్ఎస్‌లో జి.విజయరాజు ఫిర్యాదు

వివరాలు 2లో

# ఉద్యోగుల హక్కుల పరిరక్షణే ధ్యేయం



- ప్రభుత్వ ఉద్యోగులే ప్రభుత్వానికి వారధులు
- దేశానికి సందేశం ఇచ్చేలా బీసీ, ఓబీసీ ఉద్యోగుల సదస్సు నిర్వహణ
- రాష్ట్ర బీసీ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం బీసీ ఉద్యోగులకు వెన్ను దన్నుగా ఉంటూ వారికి ఎంతో ప్రాముఖ్యాన్ని ఇస్తుందని రాష్ట్ర బీసీ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. రాష్ట్ర బీసీ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రంలో బీసీ, ఓబీసీ ఉద్యోగుల రాష్ట్ర మహాసభ కు ఎస్. సవిత ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీసీ ఉద్యోగుల క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ అనంతరం మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ దేశానికి మంచి సందేశం ఇచ్చేలా బీసీ, ఓబీసీ ఉద్యోగుల సదస్సు నిర్వహణ ఉందన్నారు. రాష్ట్ర ప్రజలందరూ బీసీ, ఓబీసీ ఉద్యోగుల రాష్ట్ర మహాసభ వైపు ఆశతో చూస్తున్నారని, ఒక బీసీ మంత్రిగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకు గర్వకారణమని తెలిపారు. ఈ మహాసభను విజయవంతం చేసిన బీసీ అసోసియేషన్ అధ్యక్షులు గుత్తుల వీరబ్రహ్మం, గౌరవ అధ్యక్షులు అప్పారావు సహా ఇతర బీసీ నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే ఆశయాలను రాష్ట్రంలో అమలు చేసిన తొలి నాయకుడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని కొనియాడారు. మిగతా 6లో...



# ప్రజలపై రూ.4,498 కోట్ల విద్యుత్ భారం తగ్గింపు

ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

వివరాలు 6లో..

# క్రీడాకారుల సంక్షేమమే ధ్యేయం..



- క్రీడాంధ్రప్రదేశ్ లక్ష్యంగా శాప్ కార్యాచరణ
- సమగ్ర క్రీడా పాలసీతో రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి చేస్తున్నాం
- 54 కోట్లతో క్రీడా మౌలికవసతుల ప్రాజెక్టులకు టెండర్లు పూర్తి
- తిరుపతిలో క్రీడల అభివృద్ధికి 28.30 ఎకరాల భూకేటాయింపులు
- క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 3% హారిజాంటల్ రిజర్వేషన్
- 2026 జనవరి 15 లోపు క్రీడా యాప్‌లో సర్టిఫికెట్లు అప్లోడ్ చేయాలి
- శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు

వివరాలు 2 లో

# ప్రభుత్వ భూమిని కాజేసిన భూ బకాసురుడు



## మామూళ్ల మత్తులో రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖలు

## విచారణ చేపట్టాలని పిజిఆర్ఎస్‌లో జి.విజయరాజు ఫిర్యాదు

**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ :** మండలంలోని కె.అగ్రహారం (కొత వారి అగ్రహారం )రెవెన్యూ పరిధిలో గల ఎల్ పి నెంబర్ 65 ఆర్ఎస్ నెంబర్ 102/1ఎలో 2: 36 సెట్ల భూమిని లాహోరీ హనుమంతు నాయక్ విక్రయం పొంది దాని ద్వారా సెప్టెంబర్ 2022న రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగింది. ఈ భూమికి తూర్పున ముత్యాల రోడ్డు పడమర వైజాగ్ స్టీల్ ప్లాంట్ వారి ప్రభుత్వ భూమి దక్షిణం గ్రీన్ జీ పేపర్ మిల్లు ఉత్తరం పరిటాల సుబ్బమ్మ భూమి కలదు. ఈ ల్యాండు కె.అగ్రహారం గ్రామ సమీపంలో, తూర్పున ముక్యాల రోడ్డు ఉండటంతో ఈ ల్యాండ్ కి మంచి గిరాకీ ఉంది. అలాగే గుంటూరు నల్గొండ జిల్లాలకు సమీపంలో ఉండడం ఈ ప్రాంతంలోనే పవిత్ర దేవాలయాలైన కోటిలింగ హరిహర క్షేత్రం ముక్తేశ్వర స్వామి వారి దేవాలయం ఉండడం ఈ ప్రాంతానికి మంచి డిమాండ్ కలిగింది. అలాగే ఈ ప్రాంతం నుండే గుంటూరు జిల్లలకు రాకపోకలు నిత్యం జరుగుతూ ఉంటాయి. ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడం వలన ఈ ల్యాండ్ కు మంచి డిమాండు ఉంది. ఈ విధంగా ఈ భూమికి మంచి డిమాండ్ రావడంతో పడమర వైపున ఉన్న వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు సంబంధించిన ప్రభుత్వ భూమి పై కన్నేసిన భూ బకాసురుడు రెవెన్యూ అధికారుల సహాయంతో 3: 31 సెంట్లు భూమిగా రెవెన్యూ రికార్డులను తారుమారు చేసినట్లు సమాచారం. అదనంగా 95 సెంట్ల ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్లు తెలుస్తోంది. ఆక్రమించిన భూమితో సహా ప్లాట్లుగా ఏర్పాటు చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నట్లు ఆ గ్రామ ప్రజలు తెలుపుతున్నారు.

దీనివలన కోట్ల రూపాయలు అక్రమార్జన సొమ్ము భూ బకాసుడా జేబులో పడుతుంది. ఈ విధంగా సుమారు మూడు కోట్ల రూపాయలు ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది. అంతేకాక ఈ ల్యాండ్ లో ప్లాట్లను కొన్న వారికి భవిష్యత్తులో ఇబ్బందులు వచ్చే ప్రమాదం ఉన్నట్లు తెలుస్తుంది.కనుక జిల్లా ప్రభుత్వం అధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ జరిపించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమార్కుల పై అలాగే వారికి సహకరిస్తున్న రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖల అధికారులపై చర్యలు తీసుకోవాలని కొనుగోలు చేసిన ప్రజలు ఇబ్బంది పడకుండా ఆ భూమిని క్రయవిక్రయాలు జరగకుండా రిజిస్ట్రేషన్, రెవెన్యూ రికార్డులలో డిస్ప్యూట్ భూమిగా ఎక్కించాలని జి విజయరాజు ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ప్రభుత్వానికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## భక్తుల భాగస్వామ్యంతో ఆలయ అభివృద్ధి శుభపరిణామం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాజరాజేశ్వరి సహిత రాజశేఖరస్వామి వారి దేవస్థానంలో ఆవరణ ఫ్లోరింగ్ పనులకు ఆలయ చైర్మన్ గంటసాల రాజమోహన్రావు గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి రాజాలు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. దివిసీమలో పురాతన దేవాల యంగా పేరుందిన రాజశేఖర్ స్వామి వారి దేవస్థాన అభివృద్ధి, సుందరీకరణలో భక్తుల భాగస్వామ్యం శుభ పరిణామం అని మండలి వెంకట్రామ్ అన్నారు. అవనిగడ్డలోని ప్రాచీన శ్రీ రాజరాజేశ్వరి సమేత రాజ శేఖర స్వామి వారి దేవస్థానం అభివృద్ధి పనులకు ఆదివారం ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య) శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మండల వెంకట్రావు పూజలు చేసి పనులు ప్రారంభించారు. దేవస్థానం ఆవరణ ఫ్లోరింగ్ పనులు చేపట్టగా ముఖ్యఅతిథిగా మండలి వెంకట్రామ్ విచ్చేసి పూజలు చేసి పనులు ప్రారంభించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఘంటసాల సంతోష్ పవన్ వేదమంత్రాలతో అతిథులు, పాలకమండలిచే భూమిపూజ జరిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆదేశాలతో రాజశేఖర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మనుగా నియమితులు అయిన ఘంటసాల కన్నయ్య బాధ్యతలు చేపట్టిన అనతికాలంలోనే దాతల సహకారం సమీకరించి అభివృద్ధి పనులను ప్రారంభించటం శుభ పరిణామం అన్నారు. దేవస్థానం అభివృద్ధికి విస్తృత సహకారం అందిస్తున్న దాతలను, ప్రణాళికతో కృషి చేపట్టిన చైర్మన్ కన్నయ్యను, పాలకమండలి ప్రతినిధులను వెంకట్రామ్ అభినందించారు. నూతన పాలకమండలి ఆధ్వర్యంలో ఈ దేవస్థానంలో భక్తుల కోసం మరిన్ని సౌకర్యాలు కల్పించి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ముందుగా వెంకట్రామ్ దేవస్థానంలో స్వామివారిని, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు.

**ఘనంగా జనసేన నేత ఇరుముడులు..** ఈ సందర్భంగా దేవస్థానంలో అయ్యప్ప మాలధారుల ఇరుముడులు ఘనంగా జరిగాయి. జనసేన పార్టీ మండల నాయకుడు, దేవస్థానం పాలకమండలి ట్రస్టీ కోసూరు అవినాష్ ఇరుముడి కార్యక్రమంలో మండలి వెంకట్రామ్, నాయకులు పాల్గొని ఇరుముడులు ధరించి శబరిమలకు బయలుదేరిన మాలధారులను అభినందించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఎంపీటీసీ బొప్పన భాను, ఏఎంసి వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, నాయకులు పరుచూరి దుర్గాప్రసాద్, కంచర్ల ఆనంద్, దేవస్థానం డైరెక్టర్లు అన్నపరెడ్డి వెంకటేశ్వరమ్మ, అవనిగడ్డ రమేష్, గాలం దుర్గ, కోసూరు అవినాష్, మత్తి శివపార్వతి, వెంకటేశ్వరరావు, హంస, లక్ష్మీ నరసమ్మ, ఎక్స్ అఫీషియో సభ్యులు సత్యనారాయణ పాల్గొన్నారు.

# క్రీడాకారుల సంక్షేమమే ధ్యేయం..



**క్రీడాంధ్రప్రదేశ్ లక్ష్యంగా శాప్ కార్యాచరణ**

**సమగ్ర క్రీడా పాలసీతో రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి చేస్తున్నాం**

**₹54 కోట్ల తో క్రీడా మౌలిక వసతుల ప్రాజెక్టులకు టెండర్లు పూర్తి**

**తిరుపతిలో క్రీడల అభివృద్ధికి 28.30 ఎకరాల భూకేటాయింపులు**

**క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 3% హారిజాంటల్ రిజర్వేషన్**

**2026 జనవరి 15 లోపు క్రీడా యాప్‌లో సర్టిఫికెట్లు అప్లోడ్ చేయాలి**

**శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు**

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** క్రీడాకారుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా, 2026 వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌ను క్రీడాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవి నాయుడు స్పష్టం చేశారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలోని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో చైర్మన్ అనిమిని రవి నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడలను ఉద్యమంగా మార్చి, ప్రతి జిల్లాలో మౌలిక వసతులు కల్పించి, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని శాప్ చైర్మన్ స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతంలో క్రీడాకారులకు రావాల్సిన బకాయిలుగా సుమారు రూ.16 కోట్లను ఇప్పటికే విడుదల చేసినట్లు, అలాగే ఫిబ్రవరి నెలలో మరో రూ.8 కోట్లను క్రీడాకారులకు అందించనున్నట్లు తెలిపారు. ఈ సుధీర్ఘ క్రీడా అభివృద్ధి ప్రయాణంలో మీడియా పాత్ర అత్యంత కీలకమని అనిమిని రవి నాయుడు పేర్కొన్నారు. 2025 సంవత్సరంలో రాష్ట్ర క్రీడా శాఖకు, ముఖ్యంగా క్రీడాకారుల సంక్షేమం, క్రీడా రంగ అభివృద్ధికి నిరంతర సహకారం అందించిన మీడియా వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. 2026 సంవత్సరంలో కూడా ఇదే విధంగా మీడియా మద్దతు కొనసాగాలని ఆకాంక్షించారు. గతంలో రాష్ట్రంలో క్రీడా విభాగానికి స్పష్టమైన క్రీడా విధానం లేకుండా, సరైన మౌలిక వసతులు లేక నిద్రాణావస్థలో కొనసాగిందని తెలిపారు. తాను ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సమయంలో రాష్ట్రానికి సమగ్ర క్రీడా పాలసీ లేకపోవడంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రానికి సమగ్ర క్రీడా పాలసీని ప్రకటించడం జరిగిందన్నారు. ఈ పాలసీ రూపకల్పనలో మీడియా ప్రతినిధులు, క్రీడా సంఘాలు, ప్లేయర్స్ అసోసియేషన్ల నుంచి వచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకున్నామని, అవసరమైన మార్పులు, సవరణలు త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు. ఒలింపిక్స్, కామన్‌వెల్త్, ఏసియన్ గేమ్స్‌లను లక్ష్యంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అమలు చేస్తున్న విధానాన్ని రాష్ట్రంలోనూ అనుసరించేందుకు నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఈ దిశగా క్రీడల్లో ముందున్న తమిళనాడు సహా దాదాపు 17 రాష్ట్రాల క్రీడా విధానాలు, పనితీరును అధ్యయనం చేశామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి కోసం సుమారు రూ.54 కోట్ల విలువైన ప్రాజెక్టులకు టెండర్లు పూర్తి చేసి, అన్ని ప్రాంతాల్లో పారదర్శకంగా పనులు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. శాశ్వత క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి భాగంగా శ్రీకాకుళంలోని కోడి రామ్మూర్తి స్టేడియం అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, విశాఖపట్నం కొమ్మాదిలో సుమారు రూ.25 కోట్లతో ఆధునిక స్టేడియం నిర్మాణం కొనసాగుతోందని తెలిపారు. విజయనగరంలో ఈ ఏడాదే స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అలాగే అరకుపాడేరు ప్రాంతాల్లో క్రీడల్లో ప్రతిభ ఉన్న గిరిజన పిల్లల కోసం ఎస్టీ కంపోనెంట్ నిధులు, స్పోర్ట్స్ అథారిటీ సహకారంతో రెసిడెన్షియల్ స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. కాకినాడలో ఖేలో ఇండియా పథకం కింద సింథటిక్ ట్రాక్ పూర్తి చేసి, అక్కడే క్రీడా అకాడమీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వాటర్ గేమ్స్‌తో పాటు మల్టీ పర్పస్ స్పోర్ట్స్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. రాజమండ్రిలో అమరావతి పుష్కరాల పేరుతో మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం ఇప్పటికే ప్రారంభమైందని, అలాగే ఏలూరులో వెయిట్‌లిఫ్టింగ్ తదితర క్రీడలకు అనుకూలంగా సుమారు రూ.8 నుండి రూ.10 కోట్లతో మరమ్మత్తుల పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో కీలక క్రీడా మైదానాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన తెలిపారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ (ఐజీఎంసీ) స్టేడియంను ఆధునిక ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు శాప్ చర్యలు చేపడుతోందని, గుంటూరులోని బీఆర్ స్టేడియంను కూడా రాష్ట్ర క్రీడా అభివృద్ధి లక్ష్యంగా సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఈ స్టేడియాలు భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీలకు కేంద్రాలుగా నిలవనున్నాయని పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తిరుపతిలో క్రీడల అభివృద్ధి కోసం స్పోర్ట్స్ డిపార్ట్‌మెంట్‌కు 28.30 ఎకరాల భూమిని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ భూమిలో ఆధునిక క్రీడా మౌలిక వసతులు, అకాడమీల ఏర్పాటు ద్వారా తిరుపతిని రాష్ట్రంలోని ప్రధాన క్రీడా కేంద్రంగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. అదేవిధంగా క్రీడాకారుల భవిష్యత్తు భద్రత దృష్ట్యా, రానున్న అన్ని ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో అర్హత గల క్రీడాకారులకు 3 శాతం హారిజాంటల్ రిజర్వేషన్‌ను అమలు చేస్తున్నట్లు తెలిపారు. కబడ్డీ అసోసియేషన్‌లో కొంతకాలంగా వివాదాస్పద పరిస్థితి నెలకొందని, ఒక మహిళ 28 మంది క్రీడాకారుల సర్టిఫికెట్లు నకిలీవని ఆరోపణలతో ఫిర్యాదు చేయగా, శాప్ త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసి సర్టిఫికెట్లను పరిశీలించిందని చెప్పారు. కమిటీ విచారణలో కొందరి డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్లు నకిలీవని నిర్ధారణ కావడంతో, వారి మీద చట్టపరమైన చర్యల నిమిత్తం పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. క్రీడాకారులకు క్రీడా ప్రోత్సాహకాలు సక్రమంగా అందించేందుకు ప్రతి మూడు నెలలకు ఒకసారి క్రీడా యాప్‌లో సంబంధిత సర్టిఫికెట్లు అప్లోడ్ చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. క్రీడాకారులు శాప్ ద్వారా గుర్తింపు పొందిన క్రీడా సంఘాలు నిర్వహించే టోర్నమెంట్లలో మాత్రమే పాల్గొనాలని సూచించారు. అలాగే రాష్ట్రంలోని అన్ని క్రీడా సంఘాలు 2026 జనవరి 15వ తేదీలోపు క్రీడా యాప్‌లో తమకు సంబంధించిన సర్టిఫికెట్లు, డాక్యుమెంట్లు తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని కోరారు.

# నడిరోడ్డు మీద గొడవ చేసిన ఘటనలో తాగుబోతుల అరెస్ట్




**చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నాం..**

**ఆర్‌పేట సీఐ కే. ఏసుబాబు**



**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** నగరంలో విచక్షణారహితంగా దాడులకు పాల్పడిన వారిని ప్రజల్లో భయం తొలగించేందుకు బహిరంగంగా కోనేరు సెంటర్ల మీదుగా నడిపించాం. చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నాం అని ఆర్‌పేట సీఐ తెలిపారు. మచిలీపట్నం నడిరోడ్డు సెంటర్‌లో బహిరంగంగా మద్యం సేవించి అల్లరి, దాడులకు పాల్పడిన తాగుబోతులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఓ పెద్దాయనపై దాడి చేయడమే కాకుండా, అతడిని రక్షించేందుకు వచ్చిన సిటీ కేబుల్ ఉద్యోగులపైనా దాడి చేసిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, నిందితులపై బహిరంగ మద్యం సేవనం, దౌర్జన్యం, విధి నిర్వాహణలో జోక్యం తదితర సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్టు ఆర్ పేట సిఐ తెలియజేశారు. ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరిస్తూ,బహిరంగంగా మద్యం సేవించి అల్లరి చేస్తే కఠిన కేసులు ఎవరికీ మినహాయింపు లేదు అని స్పష్టం చేశారు.

## పంచాయతీ కార్యదర్శుల నియామకం



**మొవ్వ మేజర్ న్యూస్:** మండలంలో ఐదు పంచాయతీలకు ఇన్చార్జి కార్యదర్శులను నియమిస్తూ ఎంపీడీఓ డి. సుహాసిని ఆదేశాలు జారీ చేశారు. మండలంలో రెగ్యులర్ కార్యదర్శులు లేని పంచాయతీలకు పరిపాలన సౌలభ్యం కోసంప్రస్తుతం పనిచేయుచున్న కార్యదర్శులనుఇన్చార్జిలుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని పెదసనగల్లు పంచాయతీ కార్యదర్శి గా (రెగ్యులర్), ఇన్చార్జి కార్యదర్శిగా భట్లపెనుమర్రు, అయ్యంకి, పెదపూడి పంచాయతీలకు బాధ్యతలు నిర్వహించిన వి. ప్రభు కుమార్ పమిడిముక్కల మండలం చోరగుడి పంచాయతీ కార్యదర్శి గా బదిలీ కావడంతో ఆ ఖాళీలను ఇన్చార్జిలతోభర్తీ చేశారు. పెదపూడి కి ఎల్. వి. వి. ఎన్. కళావతి (యద్దనపూడి), పెదసనగల్లుకు కే.దేవచంద్రరావు (మొ వ్వ-2), భట్లపెనుమర్రుకు పి.సతీష్ (గూడపాడు)లను నియమించారు. అలాగే కూచిపూడి పంచాయతీ ఇన్చార్జి కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న మంత్రిపాలెం కార్యదర్శి ఈడే. వీర హనుమాన్ గౌడ్‌ను అయ్యంకి పంచాయతీకి ఇన్చార్జి కార్యదర్శిగా నియమించారు. కూచిపూడి పంచాయతీకి శ్రీనివాసరావు (పద్దారాయుడుతోట)నుఇన్చార్జిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## నిడుమోలులో హిందూ సమ్మేళనం



**మొవ్వ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నిడుమోలు గ్రామంలో ఆదివారం సాయంత్రం హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా చలమచర్ల కృష్ణమా చార్యులు (గుడివాడ), విశ్రాంత ఆచార్యులు బొమ్మరాజు సారంగపాణి (మచిలీపట్నం), కాశీనాధుని నాగేశ్వరరావు (ఎలకుర్రు)విచ్చేసి హిందూ సమ్మేళనం పై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా భజన, కోలాటం కార్యక్రమాలను నిర్వహించారు. ఆహ్వాన కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సత్యనారాయణ తదితరులు కార్యక్రమాన్ని నిర్వహించగా పలు గ్రామాలనుంచి తరలివచ్చిన హిందు బంధువులతో సమావేశ ప్రాంగణం మారుమోగింది.

## ప్రాణ రక్షణకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ద్విచక్ర వాహనాల పై ప్రయాణించేటప్పుడు ప్రాణ రక్షణకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఘంటసాల ఎస్ఐ కె.ప్రతాప్ రెడ్డి అన్నారు. ఘంటసాల మండలం లంకపల్లి గ్రామం ప్రధాన జాతీయ రహదారి పై ద్విచక్ర వాహనదారులకు ఎస్ఐ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో హెల్మెట్ ధరించడం పై ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న వారిని ఆపి హెల్మెట్ ధారకంపై అవగాహన కల్పించారు. అనంతరం ఎస్ఐ ప్రతాప్ రెడ్డి ఇటీవల జరిగిన పలు రోడ్డు ప్రమాదాలలో హెల్మెట్ లేకపోవడం వలన తలకు గాయాలై పలువురు మృతి చెందినట్లు తెలిపారు. వాహనదారులకు ఫైన్స్ వేయడం మా ఉద్దేశం కాదని వారి రక్షణ మా భాధ్యత అని తెలిపారు. హెల్మెట్‌హెల్మెట్ లేని వారికి జరిమానా విధించడం జరుగుతుందనీ, లేని పక్షంలో దగ్గరలోని షాపులో హెల్మెట్ కొనుగోలు చేసి ధరిస్తే, జరిమానా విధించకుండా వదిలేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులకు జరిమానా

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్:** నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించ డానికి సీపీ వారి ఆదేశాల మేరకు ట్రాఫిక్ డి.సి.పి. షిరీన్ బేగం పర్యవేక్షణలో నగరంలో వివిధ ప్రదేశాలలో ఆదివారం 5వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 66 కేసులలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులను ఆరవ అడిషనల్ జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్ లో ప్రవేశపెట్టగా, గౌరవ న్యాయ మూర్తి జి.లెనిన్ బాబు మొత్తం 66 మందిలో 12 మందికి ఒక్కొక్కరికి రూ. 15వేల చొప్పున రూ. 1,80,000ల మిగిలిన 54 మందికి ఒక్కొక్కరికి. 10,000 ల చొప్పున రూ. 5,40,000ల మొత్తం రూ. 7,20,000ల జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ తెలియజేయటం జరిగింది.

# భక్తి శ్రద్ధలతో లక్ష తులసి పూజలో పాల్గొన్న విక్కుర్తి

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళంలో వేంచేసియున్న శ్రీకాకుళేశ్వరస్వామి వారి ఆలయంలో నిర్వహించిన లక్ష తులసి పూజా కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. శ్రీకాకుళేశ్వర స్వామి వారి ఆలయంలో లక్ష తులసి పూజ, కుంకుమార్చన 37వ వార్షికోత్సవ కార్యక్రమాలను ఆలయ అర్చకులు, రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత అగ్నిహోత్రం భాస్కరాచార్యులు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన లక్ష తులసి ప్రత్యేక పూజ కార్యక్రమాలలో విక్కుర్తి కుటుంబ సమేతంగా పాల్గొని, పండితుల వేద మంత్రాల నడుమ సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. గ్రామానికి చెందిన మహిళా భక్తులు పెద ఎత్తున పాల్గొని, పూజా కార్యక్రమాలను తిలకించారు. అనంతరం మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్న సమారాధనను విక్కుర్తి శ్రీనివాస్ ప్రారంభించగా, పలువురు భక్తులు పాల్గొని, అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. 37వ వార్షిక ప్రత్యేక పూజ కార్యక్రమాలలో భాగంగా శనివారం శ్రీ స్వామి, శ్రీ అమ్మవార్లకు పాలాభిషేకం అలాగే రాత్రికి చందన అలంకారాలు నిర్వహించిన విషయం విధితమే. ఆయా కార్యక్రమాలలో విక్కుర్తి రాంబాబు, న్యాయవాది



విక్కుర్తి రామకృష్ణ, పులిగడ్డ చంద్ర, స్థానిక ప్రముఖులు పోతన ఆంజనేయులు, పోతన కాకులేశ్వరరావు, పోతన రాధాకృష్ణ, పోతన రవి, అంబటి నాగరాజు, కొండవీటి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం కుటుంబ సభ్యురాలు గుంటుపల్లి రాధమ్మ భౌతికకాయానికి నివాళులు అర్పించిన జంపాల

**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** మండలంలోని ఈలపోలు గ్రామం తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యురాలు గుంటుపల్లి సీతారామయ్య తల్లి గుంటుపల్లి రాధమ్మ అకాల మరణం విచారకరమని గ్రామ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి జంపాల సీతారామయ్య ఆదివారం నాడు వారి స్వగృహంలో గుంటుపల్లి రాధమ్మ భౌతికకాయానికి స్థానిక నేతలతో కలసి పసుపుకుండువా కప్పి నివాళులు అర్పించారు ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నాబోయిన చిట్టిబాబు గ్రామ పార్టీ అధ్యక్షుడు కడియాల వెంకటరావు సొసైటీ చైర్మన్ వల్లూరి కిషోర్ కుమార్ సొసైటీ డైరెక్టర్ బోయినపల్లి సాంబయ్య మాజీ సర్పంచ్, లక్ష్మణరావు స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వాహనం నడిపిన వ్యక్తికి తీవ్ర గాయాలు



**నాగాయలంక జనవరి 4 మేజర్ న్యూస్ :** నాగాయలంక మండలం ఒక్కపట్ల వారి పాలెం గ్రామపంచాయతీ పరిధిలోని అవనిగడ్డకు వెళ్ళు ప్రధాని రహదారి పైన కందుల కృష్ణ ప్రసాద్ అతిగా మద్యం సేవించి వాహనంను అత్యంత వేగంగా నడుపుట వలన ప్రమాదము జరిగినట్లుగా తెలిసి ఉన్నది ప్రమాద సమయం లో పెనుమూడి గ్రామస్తుడు కొక్కిలిగడ్డ నాంచారయ్య తన యొక్క ద్విచక్ర వాహనమైన ఎక్సెల్ సూపర్ పైన తన స్వగ్రామానికి తిరిగి వెళుతుండగా వేగంగా వచ్చిన కందుల కృష్ణ ప్రసాద్ వయస్సు 32 సంవత్సరములు ఏపీ 39 ఆర్కే 17 21 మోటార్ సైకిల్ 100 సిసి బండిని వేగముగా నడుపుతూ ఎదుటి వ్యక్తి యొక్క బండిని తప్పించబోయి, ఎదుటి వాహనంను స్వల్పంగా ఢీ కొట్టి, బండి తోలుతున్న వ్యక్తి (కందుల కృష్ణ ప్రసాద్) మద్యం మత్తులో బ్రేక్ వేయగా కొంత దూరం బండి హైవే పైన రోడ్డుమీద రాసుకుంటూ పోయి బలమైన గాయములు అయి నోటి నుండి రక్తము వచ్చి అపస్మారక స్థితిలో పడిపోయి ఉంది తరి ఉండితిరి ఉన్నారు విషయం తెలుసుకున్న స్థానికులు పోలీస్ డిపార్ట్మెంట్ వారికి తెలియపరచగా వెంటనే నాగాయలంక పోలీస్ స్టేషన్ అధికారులు అవనిగడ్డ అంబులెన్స్ వారికి ఫోన్ చేసి అపస్మార్గ స్థితిలో ఉన్న కందుల కృష్ణ ప్రసాద్ ను అవనిగడ్డ గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది వెనువెంటనే వచ్చి అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని ప్రథమ చికిత్స చేసి అంబులెన్స్ ద్వారా పంపించి ఉన్నారు. వెంటనే స్పందించిన, 108 సిబ్బందిని,పోలీస్ స్టేషన్ అధికారులకు,ధన్యవాదాలు తెలియజేశారు.

## డివిజనల్ స్థాయి రెవెన్యూ క్లినిక్..

**గన్నవరం మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**గన్నవరం తహసీల్దార్..**



**గన్నవరం, జనవరి 4, మేజర్ న్యూస్ :** గన్నవరం మండల ప్రజలకు సంబంధించిన భూసంబంధిత సమస్యల పరిష్కారానికి డివిజనల్ స్థాయి రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాన్ని సోమవారం గుడివాడ ఆర్‌డిఓ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు గన్నవరం తహసీల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెవెన్యూ క్లినిక్‌ను గుడివాడ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ నిర్వహించనున్నారని తెలిపారు. గన్నవరం మండలానికి చెందిన ప్రజలు తమకు సంబంధించిన భూ వివాదాలు, రికార్డ్ ఆఫ్ రైట్స్ సమస్యలు, పట్టాదారు పాస్‌బుక్, అడంగల్ లోపాలు, రీసర్వేకు సంబంధించిన అభ్యంతరాలు, ఇతర రెవెన్యూ సమస్యలపై ఈ క్లినిక్‌లో నేరుగా ఫిర్యాదు చేసి పరిష్కారం పొందవచ్చని పేర్కొన్నారు. కావున మండల ప్రజలందరూ తమ సమస్యలకు సంబంధించిన సంబంధిత పత్రాలతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కోరారు.



## ఆక్వా రైతులకు విద్యుత్ భారం తగ్గించడంపై హర్షం

### విద్యుత్ ధరలను ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నాం

**ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆదివారం మచిలీపట్నం టీడీపీ పార్లమెంట్ కార్యాలయంలో కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ,ఆక్వా రైతులకు యూనిట్ ఛార్జీ రూ. 3.50ల నుండి రూ. 1.50లకు తగ్గించడం హర్షనీయం గత ఐదేళ్ల వైసీపీ హయాంలో విద్యుత్ ధరలను జగన్ ఓ ఆదాయ వనరుగా మార్చుకున్నారు. ప్రజలపై నెత్తిన మోయలేని భారాన్ని వేశారు.గత వైసీపీ ప్రభుత్వంలో విద్యుత్ ఛార్జీలు భరించలేక కొంత మంది రైతులు ఆక్వా క్రాప్ హాలిడేని ప్రకటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ రంగాన్ని మెరుగుపరుస్తున్నాం.. ట్రూ అప్ ఛార్జీలను ప్రజలపై భారం వేయకుండా ప్రభుత్వమే భరించేలా నిర్ణయం తీసుకున్నాం. ఈ నిర్ణయంతో గృహ వినియోగదారులపై అదనపు విద్యుత్ భారం పడకుండా చర్యలు తీసుకున్నాం అని తెలిపారు.ఈ సమావేశంలో పాల్గొన్న డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, టీడీపీ జిల్లా అధ్యక్షులు వీరంకి వెంట గురుమూర్తి, ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ గొర్రెపాటి గోపిచంద్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కుంచే నాని, మాజీ జడ్పీటీసీ లంకే నారాయణ ప్రసాద్, కరేండ్ల సుశీల, లంకిశెట్టి నీరజ,పద్మ,తదితరులు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం..



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈ నెల 5వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి మీకోసం –ప్రజా సమస్యల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా మీకోసం – ప్రజా సమస్యల పరిష్కార వేదిక– కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చన్నారు. మీకోసం ––ప్రజా సమస్యల పరిష్కార వేదిక కాల్ సెంటర్ నంబర్ 1100కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చన్నారు. అలాగే అర్జీదారులు meekosam.ap.gov.in వెబ్ సైట్‌లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు.కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కలెక్టర్ కోరారు.

## నేడు వినతుల స్వీకరణ..

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ, జనవరి 4, మేజర్ న్యూస్ :** జనవరి 5వ తేదీ సోమవారం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం... పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. జిల్లా స్థాయి పేజీఆర్ఎస్ పరిధిలో రెవెన్యూ క్లినిక్ కూడా అందుబాటులో ఉంటుందన్నారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్‌లో నమోదు చేసుకోవచ్చని.. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

# అంధులకు వెలుగునిచ్చిన లూయి బ్రెయిలీ



**గన్నవరం, జనవరి 4, మేజర్ న్యూస్ :** ప్రపంచ వ్యాప్తంగా దృష్టిలోపం ఉన్న వారికి చదువు అనే వెలుగును అందించిన మహానుభావుడు లూయి బ్రెయిలీ అని గన్నవరం నియోజకవర్గ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చైర్మన్ దామెర సీతారామయ్య పేర్కొన్నారు. కృష్ణా జిల్లా గన్నవరం మండలం దావాజి గూడెంలో హెల్పింగ్ హ్యాండ్స్ డి.ఈ.డి స్పెషల్ ఎడ్యుకేషన్ కాలేజి, స్పందన మానసిక వికాస కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం సందర్భంగా ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ, ఫ్రాన్స్ దేశానికి చెందిన లూయి బ్రెయిలీ అంధులకు చదువు అనే వెలుగును ప్రసాదించిన గొప్ప మహనీయుడని ఆయన కొనియాడారు. హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ, స్పందన మానసిక వికాస కేంద్రం వంటి స్వచ్ఛంద సేవా సంస్థల కృషివల్ల ఎంతోమంది దివ్యాంగుల జీవితాల్లో వెలుగు నింపబడుతోందని సీతారామయ్య తెలిపారు. హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ మాట్లాడుతూ, లూయి బ్రెయిలీ చిన్న వయసులోనే ప్రమాదవశాత్తు దృష్టిని కోల్పోయినప్పటికీ, చదువుపై ఉన్న ఆసక్తితో అంధులు స్వయంగా చదవగల విధానాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో బ్రెయిలీ లిపిని రూపొందించారని ఆయన అన్నారు. ఆరు బిందువుల ఆధారంగా రూపొందించిన బ్రెయిలీ లిపి ద్వారా అంధులు అక్షరాలు, సంఖ్యలు, సంగీత నోట్స్‌ను కూడా స్పర్శ ద్వారా చదవగలుగుతున్నారని,ఈ లిపి నేడు ప్రపంచవ్యాప్తంగా అనేక భాషల్లో వినియోగంలో ఉందన్నారు. లూయి బ్రెయిలీ చేసిన ఈ ఆవిష్కరణ అంధుల విద్య, ఉపాధి, ఆత్మగౌరవానికి మార్గం వేసిందని వెంకట్ పేర్కొన్నారు. ప్రపంచ బ్రెయిలీ డే సందర్భంగా చూపు లేకపోయినా ఆత్మవిశ్వాసంతో ఉద్యోగం చేస్తున్న పసుపులేటి హనుమంతరావు (హెల్త్ డిపార్ట్మెంట్, గన్నవరం), గుత్తి శివ పార్వతి (హెల్త్ డిపార్ట్మెంట్, ఉంగుటూరు), చిరు వ్యాపారం చేస్తున్న గన్నవరం మండలం బీబీగూడెంకు చెందిన చిక్కవరపు నాగరాజులను హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ తరపున ఘనంగా సత్కరించారు. సత్కారం పొందిన వారు మాట్లాడుతూ, తమలాంటి దివ్యాంగులకు అండగా నిలుస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ సేవలు ఎంతో అభినందనీయమని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ డి.ఈ.డి స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ ట్రైనింగ్ కాలేజ్ విద్యార్థులు, సిబ్బంది, స్పందన మానసిక వికాస కేంద్రం తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు నివారణకు చర్యలు తీసుకోవాలి

**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలం ఇబ్రహీంపట్నం ప్రాంతం డాన్ బాస్కో స్కూల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంపై విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు స్పందించి అధికారులను అప్రమత్తం చేశారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఏడిసిపి గుణ్ణం రామకృష్ణ, వెస్ట్ జోన్ ఏసిపి దుర్గారావు, ట్రాఫిక్ ఏసిపి రామచంద్రరావు, రూరల్ డిఎస్పి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం స్వర్ణ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో శనివారం సాయంత్రం 6 గంటలకు రోడ్డు ప్రమాదాల నివారణ పై ఇబ్రహీం పట్నం ప్రాంతాల్లో ఉన్న టిప్పర్ల లారీ యజమానులు, డ్రైవర్లు అందర్నీ పిలిపించి వారికి పలు సూచనలు జారీ చేశారు..టిప్పర్ లారీలకు స్పీడ్ లిమిట్స్ పెట్టాలని, లారీ డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ఓవర్ లోడ్ తో ప్రయాణించరాదని, లారీలకు జిపిఆర్ఎస్ అమర్చాలని, లారీ డ్రైవర్లకు వారంలో ఒకరోజు సెలవు ఇవ్వాలని,అలాగే లారీ యజమానులు అందరూ లారీల వివరాలు స్థానిక



పోలీస్ స్టేషన్లో నమోదు చేయించాలని ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు చేపడతామని, రూల్స్ పాటించకుండా వాహనాలు నడిపితే లారీ యజమానులతో పాటు డ్రైవర్ల పై చట్టపరమైన చర్యలు తప్పవని ఏడీసీపీ గుణ్ణం రామకృష్ణ ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో తెలిపారు.

# భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనం నిర్మాణం కోసం ప్రతిపాదనలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పట్టాభి స్మారక భవనం నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని కొలతలు వేసేందుకు గాను ఆ స్థలాన్ని ఆదివారం మచిలీపట్నం నగర కార్పొరేషన్ కమిషనర్, సిహెచ్ వివిఎస్ బాపిరాజు, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ లు పరిశీలించి ఆ స్థలంలో ఉన్న పిచ్చి మొక్కలను మున్సిపల్ జెసిబి తో తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్రాబ్యాంక్ వ్యవస్థాపకుడు స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య పేరిట నిర్మించే స్మారక భవనం కోసం గౌరవ చీఫ్ సెక్రటరీ ప్రతిపాదనలు పంపమన్నారని,అందులో భాగంగా ఆ స్థలానికి కొలతలు వేసి ప్లాను వగైరాలు చీఫ్ సెక్రటరీ కి పంపటం జరుగు తోందని తెలిపారు. పట్టాభి స్మారక భవనం నిర్మాణ విషయమై చీఫ్ సెక్రటరీ ఈనెల 7వ తేదీన సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నారని కూడా మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజు తెలిపారు. బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45 డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ మచిలీపట్నంలో వైసీపీ నాయకుల దుర్మార్గం వల్ల పట్టాభి స్మారక భవనం నిలిపివేయబడిందని, మచిలీపట్నం నగర కార్పొరేషన్ లో వైసీపీ మేయర్, కార్పొరేటర్లు హైకోర్టు వారి ఉత్తర్వులను కూడా గౌరవించకుండా అధికార మదంతో, పట్టాభి స్మారక భవనం నిర్మాణం కోసం2025 జూలై నెల కౌన్సిల్ సమావేశంలో పెట్టి ఇప్పటి వరకు ఎటువంటి నిర్ణయము తీసుకోకపోవడం చే మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాల సౌరి, ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావులు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దృష్టికి తీసుకు వెళ్లగా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్ర బాబు ఈ విషయంపై ప్రతిపాదనలు పంపితే మంత్రివర్గ క్యాబినెట్ లో చర్చించి,తీర్మానిస్తామని చెప్పడంతో మచిలీపట్నంలో ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా పట్టాభి స్మారక భవనం ఏర్పాటవుతుంది అనే నమ్మకం ప్రజల్లో కలిగిందని అన్నారు.



## మల్లిపూడి కుటుంబ సభ్యులకు బండి రామకృష్ణ ఆర్థిక సాయం

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం చిన పోతేపల్లిగ్రామంలో గుండెపోటుతో మరణించిన మల్లిపూడి శ్రీనివాసరావు కుటుంబానికి అండగా నిలిచిన జనసేన ఇంచార్జి,డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ ఇటీవలే మరణించిన మల్లిపూడి శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించి రూ. 15వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ హఠాత్తుగా కుటుంబాన్ని పోషించే యజమాని మల్లిపూడి శ్రీనివాసరావు మృతి చెందటంతో ఆ కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది అన్నారు. చిన పోతేపల్లి కూటమి నాయకుల సహకారంతో రూ. 15వేల ఆర్థిక సహాయం అందజేశామని ప్రభుత్వ పరంగా ఫించన్ మంజూరు చేస్తామని ఇంటి నిర్మాణం కొరకు ప్రభుత్వం పథకం వర్తించేలా అధికారులతో మాట్లాడతామని బాధిత కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బండిశివ, కాటం మధు, తోట రాజేష్, శ్రీపతి చంద్రం, కటికల సుబ్బారావు, వీర్నాల వీరబాబు, గడ్డంరాజు పోతేపల్లి గ్రామ పంచాయతీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# గన్నవరం నియోజక వర్గ అభివృద్ధియే నా అజెండా..







**గన్నవరం, మేజర్ న్యూస్ :** గన్నవరం నియోజకవర్గ అభివృద్ధియే తన ఏకైక లక్ష్యమని, గ్రామాల్లోని ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. ఆదివారం విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో పర్యటించిన ఆయన, 'పల్లె పండుగ 2.0'లో భాగంగా రూ. 2 లక్షలతో నిర్మించిన గోకులం షెడ్‌ను ప్రారంభించారు. అనంతరం కోటగట్టు సెంటర్ వద్ద నూతనంగా నిర్మించిన సర్దార్ గౌతు లచ్చన్న గౌడ్ బస్సు షెల్టర్‌ను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ నున్న వెస్ట్ బైపాస్ అండర్‌పాస్ నుండి నున్న సెంటర్ వరకు రోడ్డు కుచించుకు పోవడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని, దీని పరిష్కారానికి రూ. 9 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇప్పటికే రూ. 4.30 కోట్ల నిధుల కోసం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు వెల్లడించారు. రోడ్డు ఆక్రమణల తొలగింపు సమయంలో వ్యాపారులు నష్టపోకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని, తాను వ్యాపారులకు వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధి కోసం కొన్ని కఠిన నిర్ణయాలు తప్పవన్నారు. గన్నవరం నియోజకవర్గంలో ఎన్టీఆర్ జిల్లా పరిధిలోకి వచ్చే 9 గ్రామాలపై నిర్లక్ష్యం తగదని అసహనం వ్యక్తం చేశారు. కృష్ణా జిల్లా మాదిరిగానే ఎన్టీఆర్ జిల్లా నుండి కూడా సమానంగా నిధులు రావాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ రంగం కుదేలైందని, తొమ్మిది సార్లు ఛార్జీలు పెంచి ప్రజలపై భారం వేశారని విమర్శించారు. అయితే, ట్రూ అప్ ఛార్జీల భారం ప్రజలపై పడకూడదనే ఉద్దేశంతో రూ. 4,498 కోట్లను కూటమి ప్రభుత్వమే భరిస్తుందని యార్లగడ్డ వెంకట్రావు వెల్లడించారు. దావోజిగూడెం రోడ్డు విస్తరణతో పాటు గన్నవరం పోలీస్ స్టేషన్, ఎమ్మార్వో కార్యాలయాల ఆధునికీకరణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లోని సమస్యలపై ఆయా గ్రామాల ప్రజలు సమావేశాలు నిర్వహించి తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఏ సమస్య ఉన్నా నేరుగా తన కార్యాలయంలో సంప్రదిస్తే తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో విజయవాడ రూరల్ మండల ఎంపీడీఓ విగిన్స్, టిడిపి మండల అధ్యక్షులు గొడ్డళ్ల చిన రామారావు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు పొదిలి దుర్గారావు, నున్న గ్రామ టిడిపి అధ్యక్షులు కలతోటి శ్రీనివాసరెడ్డి, టీడీపీ నాయకులు మాదు శివరాంప్రసాద్,చల్లగాలి సునీల్ కుమార్,గండికోట సీతయ్య, బొకినాల తిరుపతిరావు, గంపా శ్రీనివాస్, గుంటక సుబ్బారెడ్డి, పట్టపు చంటి, బేతపూడి ముత్తయ్య, అంగజాల లక్ష్మీ నారాయణ, గుండాల వెంకటేష్, మేక నాగబాబు, మిరంపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి రూ.50,000 విరాళం

### మందలపు రాధాకృష్ణమూర్తి కుటుంబానికి ఆలయ కమిటీ కృతజ్ఞతలు

**హనుమాన్ జంక్షన్, జనవరి 4, మేజర్ న్యూస్ :** బాపులపాడు గ్రామంలో నూతనంగా నిర్మాణంలో ఉన్న శ్రీ హరిహర సుత శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవస్థానం అభివృద్ధికి అప్పనవీడు గ్రామానికి చెందిన మందలపు రాధాకృష్ణమూర్తి సులోచన తమ కుటుంబం తరపున రూ.50,000/- (అక్షరాల యాభై వేల రూపాయలు) విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి కృపతో మందలపు రాధాకృష్ణమూర్తి కుటుంబం ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. దేవస్థాన నిర్మాణానికి ఇలాంటి విరాళాలు ఎంతో ప్రోత్సాహకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుడపాటి రత్నశేఖర్, కొల్లి వెంకటరావు, తమిరి రమేష్, తుమ్మల నారాయణరావు, కొలకలేటి భోగేశ్వరరావు, కాకుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొని, దాత మందలపు రాధాకృష్ణమూర్తిని ఘనంగా అభినందించారు. ఆలయ కమిటీ తరఫున వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి రూ.25,516 విరాళం

### కీర్తిశేషులు రావులపల్లి సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం దానం



**హనుమాన్ జంక్షన్, జనవరి 4, మేజర్ న్యూస్ :** బాపులపాడు గ్రామంలో నూతనంగా నిర్మాణం జరుపుకుంటున్న శ్రీ హరిహరసుత శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవస్థానం నిర్మాణానికి హనుమాన్ జంక్షన్ వాస్తవ్యులు కొండపల్లి సత్యనారాయణ సోదరి రావులపల్లి సాయి కుమారి, తమ భర్త కీర్తిశేషులు రావులపల్లి సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం, ఆలయ నిర్మాణానికి రూ.25,516/- (అక్షరాల ఇరవై అయిదు వేల అయిదు వందల పదహారు రూపాయలు) విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, స్వామి కృపతో దాత కుటుంబం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అలాగే కీర్తిశేషులు రావులపల్లి సుబ్రహ్మణ్యం ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆలయ కమిటీ తరపున దాత కుటుంబానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, ఇలాంటి భక్తి భావనతో అందించే విరాళాలు దేవస్థాన నిర్మాణానికి ఎంతో దోహదపడుతున్నాయని తెలిపారు.



## మన్యం ట్రైబల్ ఏరియాని డెవలప్ చేసి రోడు సౌకర్యం కల్పించిన డిప్యూటీ సీఎం కొణిదల పవన్కళ్యాణ్

**కోడూరు మేజర్ న్యూస్ :** స్వతంత్రం వచ్చి ఎన్ని సంవత్సరాలు గడిచినా ఏ నాయకుడు చేయలేని పని చేసి చూపించిన పవన్కళ్యాణ్ డిప్యూటీ సీఎం పవన్కళ్యాణ్ దివిసీమ కోడూరు మండలంలో పాలాభిషేకం చేయటం జరిగింది. ఎన్నో దశాబ్దాలుగా అడవి తల్లి బిడ్డలు ఎటువంటి సౌకర్యం లేకుండా మగ్గిపోతున్న సమయంలో పవన్కళ్యాణ్, అడవి తల్లి బిడ్డలకు ఒక దేవుడులా వరం ఇవ్వడం జరిగింది. ఇంత మంచి మనసున్న నాయకుడికి ఇలా పాలాభిషేకం, చేయటం దివిసీమ ఎస్టీ సంఘాలు చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నామని కృష్ణాజిల్లా ఎస్టీ సంఘాల అధ్యక్షుడు మంగళగిరి శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమం న్యూయర్ రోజున జరగాల్సి ఉండగా అనివార్య కారణాల వల్ల జనవరి 4న జరిపించడం జరిగింది అని మాజీ డిసి వైస్ చైర్మన్ కాగిత రామారావు అన్నారు. ఈ సందర్భంగా ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో పాస్టర్స్ తరపున విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోడూరు టౌన్ జనసేన పార్టీ అధ్యక్షులు కోట రాంబాబు, కోడూరు పిఏసిఎస్ చైర్మన్ పూతబోయిన కరుణ కుమార్, మాజీ డిసి వైస్ చైర్మన్ కాగిత రామారావు,, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్....





**విజయవాడ టౌన్ మేజర్ న్యూస్ :**పశ్చిమ జోన్ ఏ డి సి పి గుణ్ణం రామకృష్ణ, టూ టౌన్ పోలీస్ స్టేషన్ ని పరిశీలించి, స్టేషన్ లోని సిబ్బంది పనితీరు, స్టేషన్ రికార్డులను పరిశీలించి, రౌడీ షెటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ లో భాగంగా ప్రతి మద్యం షాపుల దగ్గర, ముఖ్యమైన అన్ని జంక్షన్ల వద్ద ఎఫ్,ఆర్,ఎస్ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, ఎటువంటి చెడు నడత కలిగిన వ్యక్తులు ఏమైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే, సదరు నిఘా నేత్రాల ద్వారా గుర్తించి,వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, రౌడీషీటర్లు సదరు విషయం గమనించి ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు గాని, చట్ట విరుద్ధమైన చర్యలు గాని పాల్పడవద్దని సూచించినారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాల వాడకం,రవాణా వంటి నేరాలకు పాల్పడే వారిపై పిట్,ఎన్ డి పి ఎస్ యాక్ట్, అమలు చేసి వారిని ఏడాది పాటు నిర్బంధంలో ఉంచుతామని, పదే పదే నేరాలకు పాల్పడే వారిని నగర బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. చెడు నడత కలిగిన వ్యక్తులు వారి ప్రవర్తన మార్చుకుని సమాజం పట్ల బాధ్యతాయుతంగా ఉంటూ కుటుంబంతో కలిసి జీవించాలని తెలిపినారు. ఈ కౌన్సిలింగ్ లో టూ టౌన్ ఇన్స్పెక్టర్ కొండలరావు, టూ టౌన్ ఎస్ఐ హరి ప్రసాద్, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## నగరంలో ప్రారంభమైన సంక్రాంతి సందడి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ధనుర్మాసం సందర్భంగా నగరంలో ఆదివారం జిల్లా కోర్ట్ సెంటర్‌లో గంగిరెద్దుల సందడి. గంగిరెద్దుల ఆట అనేది ఒక జానపద కళారూపం. ఇది తరతరాలుగా సాంప్రదాయంగా వస్తోంది. సంక్రాంతి సందర్భంగా డుడు బసవన్న ఇటురా బసవన్న అని గానం చేస్తూ సన్నాయి, డోలు వాయిస్తారు. ఈ సాంప్రదాయ జానపద కళారూపంను ప్రజలు ఆదరించకపోతే భవిష్యత్తులో కనుమరుగే అవకాశం లేకపోలేదు.

# దేశంలోనే తొలిసారి విద్యుత్ ఛార్జీల తగ్గింపు




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రజలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గొప్ప ఊరటను ఇస్తూ ట్రూ అప్ అమలుతో యూనిట్ కి 13 పైసలు తగ్గింపు వేలకోట్ల భారాన్ని ప్రభుత్వం భరిస్తుందని ఏఎంసి చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలోనే తొలిసారి విద్యుత్ ఛార్జీలను తగ్గించిన ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వానిదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలకమైన, చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సుపరిపాలన అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతోందని, ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్నికల హామీలను మాత్రమే కాకుండా, ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తోందని అన్నారు. గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలు తీవ్ర కష్టాలు ఎదుర్కొన్నారని, ముఖ్యంగా విద్యుత్ రంగం అనిశ్చితి, ఆర్థిక ఒత్తిడి, గందరగోళ పరిస్థితుల్లోకి నెట్టబడిందని విమర్శించారు. విద్యుత్ అనేది రాజకీయ అస్త్రం కాదని, ప్రజల జీవితాలతో ముడిపడిన కీలక మౌలిక రంగమని పేర్కొన్నారు. అలాంటి రంగాన్ని మూర్ఖపు నిర్ణయాలతో అప్పుల పాలుచేసి, రాష్ట్ర విద్యుత్ వ్యవస్థను ప్రధాన ఆదాయ వనరుగా మార్చారని ఆరోపించారు. 2019లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారం నుంచి దిగిపోయే నాటికి రాష్ట్రం మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఉందని గుర్తు చేశారు.

అయితే జగన్ రెడ్డి ప్రమాణ స్వీకార రోజున విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తానని చెప్పి, తన ఐదేళ్ల పాలనలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి సుమారు రూ.32 వేల కోట్ల భారం ప్రజలపై మోపారని అన్నారు. విద్యుత్ కోతలతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని, కమీషన్ల కోసం విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఫలితంగా రూ.1.29 లక్షల కోట్ల అప్పులు మిగిలాయని తెలిపారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిర్వీర్యమైన విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సంస్కరణలు చేపట్టిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టంగా చెప్పారని, అధికారంలోకి వచ్చిన తరువాత వేల కోట్ల రూపాయల ట్రూఅప్ భారాన్ని ప్రభుత్వం పూర్తిగా భరించిందని తెలిపారు. 20192024 కాలానికి సంబంధించి రూ.4,498 కోట్ల ట్రూఅప్ ఛార్జీలు వసూలు చేయాలని ఏపీఈఆర్సీ లేఖ రాసినప్పటికీ, ఆ భారాన్ని కూడా ప్రభుత్వమే భరిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు. 1999లో ఏపీఈఆర్సీ ఏర్పాటైనప్పటి నుంచి తొలిసారి ట్రూ డ్రాప్ ఛార్జీలు నమోదు కావడం కూటమి ప్రభుత్వం చేపడుతున్న విద్యుత్ సంస్కరణల ఫలితమేనని తెలిపారు. ట్రూ ట్రూ డ్రాప్ తీసేయాలి అమలుతో విద్యుత్ ఛార్జీల్లో యూనిట్కు 13 పైసలు తగ్గించడం దేశంలోనే తొలిసారి జరిగిందని చెప్పారు. అలాగే జగన్ రెడ్డి పాలనలో ఆక్వా రైతుల నుంచి యూనిట్కు రూ.3.50 వసూలు చేస్తే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత యూనిట్కు రూ.1.50కి తగ్గిస్తూ రైతులకు భారీఊరటనిచ్చిన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, విద్యుత్ రంగంలో తీసుకుంటున్న ఈ సంస్కరణలు రాష్ట్ర అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తాయని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రావి రత్నగిరి,పర్చూరి దుర్గా ప్రసాద్,బండే రాఘవ,దాసినేని శ్రీనివాసరావు,బళ్ల ప్రసాద్,ముప్పరాజు సందీప్,చిరివెళ్ల పుల్లారావు తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రజలపై రూ. 4,498 కోట్ల విద్యుత్ భారం తగ్గింపు



**గన్నవరం, జనవరి 4, మేజర్ న్యూస్ :** ఎన్నికల హామీల అమలులో భాగంగా రాష్ట్ర ప్రజలపై రూ.4,498 కోట్ల విద్యుత్ భారం పడకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తప్పించారని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. 2019– 24 మధ్యకాలంలో ట్రూ అప్ చార్జీలు రూ.4498 కోట్లు వసూలు చేసేందుకు ఏపీఈఆర్సి కూటమి ప్రభుత్వానికి లేఖ రాయగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ భారాన్ని ప్రజలపై వేయొద్దని, ప్రభుత్వమే చెల్లిస్తుందని ప్రకటించటం ప్రజలకు మేలు చేసే విషయంగా పేర్కొన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు చేపడుతున్న విద్యుత్ సంస్కరణల ఫలితంగా ఏపీఈఆర్సి ఏర్పాటు అయిన 1999 నుండి తొలిసారి ట్రూ డౌన్ చార్జీలు నమోదు అవుతున్నాయన్నారు. ట్రూ డౌన్ అమలు ద్వారా తమ ప్రభుత్వం విద్యుత్ చార్జీల్లో యూనిట్కు 13 పైసలు తగ్గించిందని తెలియజేశారు. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచేది లేదని స్పష్టమైన హామీ ఇచ్చిన చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు వేలకోట్ల ట్రూ అప్ ద్వారాన్ని ప్రజలపై పడకుండా చూడటం చారిత్రాత్మక నిర్ణయంగా అభివర్ణించారు. విద్యుత్ చార్జీలు తగ్గిస్తానని ప్రమాణస్వీకారం రోజున ప్రగల్బాలు పలికిన జగన్ మోహన్ రెడ్డి తన అస్తవ్యస్త విధానాల ద్వారా 5ఏళ్ళ పాలనలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి రూ. 32 వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపారని ఆరోపించారు. 2019లో మిగులు విద్యుత్ తో ఉన్న రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో విద్యుత్ కోతలతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. కమిషన్లకు కక్కుర్తి పడి ఎక్కువ ధరకు విద్యుత్ ను కొనుగోలు చేసి రూ. 1.29 కోట్ల అప్పులు మిగిల్చారని విమర్శల వర్షం కురిపించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ఆక్వా రైతులకు యూనిట్ కు రూ. 3.50 చొప్పున వసూలు చేయగా తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కీలక నిర్ణయం తీసుకొని యూనిట్కు రూ. 1.50 తగ్గించి ఆక్వా రైతులకు ఊరట కల్పించారని యార్లగడ్డ గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో రూ. 5.19 లకు యూనిట్ విద్యుత్ ను కొనుగోలు చేయగా తమ ప్రభుత్వం రూ.4.70 కొనుగోలు చేస్తుందని వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో పయనింపజేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెన్యువబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యమిస్తూ సోలార్, పవన విద్యుత్ ఏర్పాటే లక్ష్యం గా ముందుకు సాగుతున్నారని తెలియజేశారు. సోలార్ పవర్ ను ప్రోత్సహించేందుకు ఎస్సీ ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్ టాప్ లు అందించడంతోపాటు బీసీ వర్గాలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీకి అదనంగా రూ. 20 వేలు కూటమి ప్రభుత్వం ఇస్తుందని ఎమ్మెల్యే యార్లగడ్డ పేర్కొన్నారు. చంద్రబాబు పాలనలో విద్యుత్ కోతల నుండి ప్రజలను విముక్తి కల్పించడమే కాకుండా విద్యుత్ చార్జీల భారం కూడా పడకుండా తప్పించి రాష్ట్ర ప్రజలకు ఆపద్బాంధవుడిగా మారారని ప్రశంసించారు. ప్రజల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ప్రజలందరూ అండగా ఉండాలని ఈ సందర్భంగా యార్లగడ్డ పిలుపునిచ్చారు.

# ఉద్యోగుల హక్కుల పరిరక్షణే మా ప్రభుత్వ ధ్యేయం




(మొదటిపేజీ తరువాయి)



బీసీలకు రిజర్వేషన్లు కల్పించి, వారు రాజకీయంగా, పారిశ్రామికంగా ఎదిగేలా చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ ఒరవడిని కొనసాగిస్తూ బీసీ ఉద్యోగుల పక్షపాతి గా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉద్యోగుల భయాలకు తావులేకుండా ప్రశాంతంగా పనిచేసే పరిస్థితి ఉందని భరోసా ఇచ్చారు. బీసీ, ఓబీసీ వర్గాల అభివృద్ధికి విద్యే కీలకమని, డీఎస్సీ, సివిల్ సర్వీసెస్ కోచింగ్లు, బీసీ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల ఆధునీకీకరణ ద్వారా ప్రభుత్వం మద్దతు ఇస్తోందని తెలిపారు. ఏప్రిల్ 11 న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని రాష్ట్ర స్థాయిలో ఘనంగా నిర్వహించేలా ముఖ్యమంత్రితో చర్చిస్తానన్నారు. చట్టసభల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లపై తీర్మానం కేంద్రానికి పంపిన విషయాన్ని గుర్తు చేశారు. అమరావతి, పోలవరం, పరిశ్రమల అభివృద్ధితో రాష్ట్ర భవిష్యత్తుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి ఎస్. సవిత పేర్కొన్నారు. రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, దేశంలోనే తొలిసారిగా బీసీ, ఓబీసీ ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా అమరావతిలో ఈ మహాసభ జరగడం చారిత్రాత్మకమని అన్నారు. గతంలో బీసీలపై జరిగిన అణచివేతకు ఈ సభ ధైర్యాన్ని ఇచ్చిందని, భవిష్యత్తులో బీసీల వైపు చూడాలంటే భయపడేలా బీసీల రక్షణ కోసం ప్రత్యేక "బీసీ రక్షణ చట్టం" తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోందని తెలిపారు. బీసీలు కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా అన్ని రంగాల్లో ఎదగాలని పిలుపునిచ్చారు. బీసీ ఉద్యోగులతో 26 జిల్లాల కమిటీలను వేయడం అభినందించాల్సిన విషయమన్నారు. గతంలో మాట్లాడితే చాలు అనేక కేసులు పెట్టి జైళ్లలో వేసారన్నారు. బీసీ ఉద్యోగులు ఒక మంచి చైతన్యంతో ముందుకు రావడం మంచి పరిణామమన్నారు. బీసీలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందన్నారు. ఏప్రిల్ 11 న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని రాష్ట్ర స్థాయిలో అమరావతిలో ఘనంగా నిర్వహించుకుందాం అని అన్నారు. ఒకప్పుడు బీసీలు అంటే ఓటర్లుగా మాత్రమే ఉండేవారు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు వారిని ఓటర్లుగా కాకుండా రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు..

స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించారు. సంక్షేమ పథకాల్లో భాగస్వాముల్ని చేశారు. గతంలో నేను బీసీ సంక్షేమ మంత్రిగా ఉన్నప్పుడు కూడా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలకు రూపకల్పన చేశాం. విదేశీ విద్య లాంటి పథకాలు తీసుకొచ్చాం. కేంద్ర ప్రభుత్వం బీసీలకు అమలు చేస్తున్న పథకాలను గత ఐదేళ్ల సద్వినియోగం చేసుకోకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ప్రస్తుతం ఆ పథకాలపై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని, కేంద్రం బీసీల కోసం కేటాయించే ప్రతి రూపాయిని సద్వినియోగం చేసుకుందామన్నారు. బీసీ ఉద్యోగుల సంఘం నేత గుత్తుల వీరబ్రహ్మం మాట్లాడుతూ, రాష్ట్రంలో అవుట్సోర్సింగ్, కాంట్రాక్ట్, రెగ్యులర్ విభాగాల్లో కలిపి 7 లక్షల మంది బీసీ ఉద్యోగులు ఉన్నారని తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఏప్రిల్ 11 ను ప్రభుత్వ సెలవుగా ప్రకటించాలని, బీసీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు, క్రీమీలేయర్ తొలగింపు, బీసీ అట్రాసిటీ చట్టం అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ముఖ్య కార్యదర్శి సత్యనారాయణ, బీసీ, ఓబీసీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ కేదరేశ్వరరావు, జనరల్ సెక్రటరీ లు పి. శ్రీధర్, భూషణ్ రావు, ట్రెజరర్ వై. శంకర్ రావు, 26 జిల్లాల ఉద్యోగులు పాల్గొన్నారు.

# అమ్మ, నాన్న' పిలుపుల్లోని తీయదనం.. 'మమ్మీ, డాడీ'ల్లో లేదు

## 3వ ప్రపంచ తెలుగు మహాసభల్లో ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఉద్ఘాటన




**విజయవాడ, మేజర్ న్యూస్ :** తెలుగు భాషలోని మాధుర్యం, తెలుగువారైన మన సంస్కృతీ సంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శమని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. 'అమ్మ, నాన్న' అని పిలవడంలో ఉన్న తీయదనం.. 'మమ్మీ, డాడీ' అనే పిలుపుల్లో దొరకదని, పాశ్చాత్య పోకడలతో మన మూలాలను మర్చిపోకూడదని ఆయన హితవు పలికారు. 3వ ప్రపంచ తెలుగు మహాసభల్లో భాగంగా రెండో రోజైన ఆదివారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. ఉదయం సభలో మారిషస్ అధ్యక్షుడు ప్రసంగిస్తూ తన దేశంలో ఉగాది పచ్చడి చేసుకుంటానని చెప్పినప్పుడు సభ మొత్తం చప్పట్లతో మార్మోగిందని గుర్తుచేశారు. ఎక్కడో ఉన్న వారు మన పండగను జరుపుకుంటుంటే.. మన తెలుగు రాష్ట్రాల్లో మాత్రం ఉగాదిని, శ్రీరామనవమిని మర్చిపోయే పరిస్థితి రావడం బాధాకరమన్నారు. ఇంగ్లీషు చదువులు, ఉద్యోగాల కోసం ఆ భాష నేర్చుకోవడం తప్పుకాదని, కానీ దానికోసం అమ్మభాషను, ఆచారాలను విస్మరించవద్దని కోరారు. తాను స్పీకర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అసెంబ్లీలో తెలుగు అమలుపై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు అయ్యన్నపాత్రుడు వెల్లడించారు.

సభలో ఎమ్మెల్యేలు తెలుగులోనే మాట్లాడాలని, మంత్రులు ఇచ్చే సమాధానాలు, సభ తాలూకు రికార్డులు (ప్రొసీడింగ్స్) అన్నీ కచ్చితంగా తెలుగులోనే ఉండాలని నిబంధన విధించినట్లు తెలిపారు. తెలుగు భాషకు, జాతికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మహనీయుడు నందమూరి తారకరామారావు అని స్పీకర్ కొనియాడారు. ఆయన సినిమాల్లో కూడా వ్యాపార దృక్పథం కాకుండా.. 'ఉమ్మడి కుటుంబం', 'వరకట్నం' వంటి చిత్రాల ద్వారా సమాజానికి సందేశాన్ని ఇచ్చారని గుర్తుచేశారు. రాజకీయ పార్టీ పెట్టినప్పుడు కూడా దానికి 'తెలుగుదేశం' అని పేరు పెట్టి తెలుగు వారి ఆత్మగౌరవాన్ని చాటారని అన్నారు. నన్నయ్య, తిక్కన, శ్రీకృష్ణదేవరాయలు వంటి వారి చరిత్రను నేటి పిల్లలకు తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ మూడు రోజుల సభల్లో భాషాభివృద్ధికి సంబంధించి మేధావులంతా చర్చించి, ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం కావాలో తీర్మానాలు చేసి పంపాలని స్పీకర్ కోరారు. ఆ తీర్మానాలను అసెంబ్లీలో చర్చకు పెట్టి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అమలు జరిగేలా స్పీకర్ గా తన వంతు కృషి చేస్తానని అయ్యన్నపాత్రుడు హామీ ఇచ్చారు.

# మర్రిపాలెం అభివృద్ధికి కృష్ణారావు కృషి మరువలేనిది

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మర్రిపాలెం గ్రామ అభివృద్ధికి కృష్ణారావు కృషి మరువలేనిదని గ్రామ పెద్దలు తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ మండ లి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం అవనిగడ్డ వంతెన సెంటర్లోని కృష్ణారావు విగ్రహానికి నాగాయలంక మండలం మర్రిపాలెం గ్రామ మాజీ సర్పంచ్ బండ్రెడ్డి వెంకట గోపాలరావు, మద్ది వెంకటేశ్వరరావు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మర్రిపాలెం గ్రామానికి ప్రభుత్వ ఆయుర్వేద హాస్పిటల్ ఏర్పాటు, రహదారుల నిర్మాణంలో కృష్ణారావు కృషి చిరస్మరణీయమన్నారు. మండలి కుటుంబం కృషితో తమ గ్రామంలో అనేక మౌళిక సౌకర్యాలు ఏర్పడాయన్నారు. మర్రిపాలెం నుంచి వచ్చిన మద్ది సాంబశివరావు, మద్ది సుబ్బారావు, గుండు దామోదరరావు, బండ్రెడ్డి శ్రీనివాసరావు, మద్ది పవన్, మద్ది నరేంద్ర, మద్ది సుధీర్, సనకా శ్రీను, గుండాబత్తుల లక్ష్మయ్య, మద్ది రామ తులసి, లక్ష్మీ నాంచారమ్మ, నిర్మల, బండ్రెడ్డి లక్ష్మీ పెరుమాళ్ళు నివాళులు అర్పించారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, జనసేన పార్టీ కోడూరు మండల నాయకులు రెడ్రౌతు కృష్ణబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, టీడీపీ టౌన్ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి చిన్నా, మాదివాడ రత్నారావు, యర్రంశెట్టి సుబ్బారావు, రాజశేఖరస్వామి దేవస్థానం చైర్మన్ ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య), శ్రీ లంకమ్మ అమ్మవారి ఆలయ చైర్మన్ అన్నపరెడ్డి వెంకటస్వామి, గాంధీ క్షేత్రం ప్రధాన కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మానేపల్లి కోటయ్య, గాంధేయవాది గరికపాటి సీతారామయ్య, ప్రముఖ న్యాయవాది బొప్పన వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, టీసీ అధ్యక్షుడు రేపల్లె రవీంద్ర, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, దేవస్థానం డైరెక్టర్లు మత్తి శివపార్వతి, అన్నపరెడ్డి వెంకటేశ్వరమ్మ, మాజీ డైరెక్టర్ విశ్వనాధపల్లి పాప, కూటమి నాయకులు బండే రాఘవ, బచ్చు శ్రీహరి, సిద్ధినేని అశోక్ నాయుడు, కమ్మిలి సాయిభార్గవ, దేగల రాఘవ, మండలి శివప్రసాద్, పిరాటి బలరాం, బాలు శ్రీనివాస్, సిద్ధాబత్తుల హరినాధబాబు, లింగం బాబూరావు, అడపా వెంకటేశ్వరరావు, ముళ్లపూడి శ్రీను, కూరాకుల శివప్రసాద్, ఆకుల సీతామహాలక్ష్మి, బాలమ్మ, గరికపాటి హరిబాబు, చెన్ను గాంధీ, చెన్ను బాబూరావు, పుల్లగోరు రాజేంద్ర, మండలి రామ్మోహన రావు, భోగాది బాలకృష్ణ, గుగ్గిలం శ్యాంకుమార్, బడే సుబ్బారావు, షేక్ మొగల్ మురాద్ బేగ్, బాబావలీ, వాహేదుల్లా, గుడివాక నరహరి, బచ్చు ఆదినారాయణ, దామెర్ల సతీష్, యాసం శ్రీరాములు, మెగావత్ గోపి, మైలా హరిబాబు, కంచర్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# చదువే సమాజంలో గౌరవం పెంచుతుంది : మంత్రి నారాయణ







**విజయవాడ, మేజర్ న్యూస్ :** చదువే సమాజంలో అందరికీ గౌరవం పెంచుతుందని.. ఆ చదువు వల్లే తాను ఈ స్థాయిలో ఉన్నానని మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. నిరుపేదలకు నాణ్యమైన విద్యను అందించినప్పుడే నా లక్ష్యం నెరవేరుతుందన్నారు. పరమేశ్వరి నగర్ ప్రాంతంలో సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న డా.ఏపీజే అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. శంకుస్థాపన అనంతరం మంత్రి మాట్లాడుతూ నెల్లూరు సిటీ పరిధిలో సుమారుగా 94 వేల ఇల్లులు ఉన్నప్పటికీ 84 వేల ఇంటింటికి తిరగడం జరిగిందన్నారు. అప్పుడే పేదలకు నాణ్యమైన విద్యను అందించాలని నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. తాను కటిక పేదరికం నుంచి వచ్చిన వాడినని పేదరికం విలువ తెలుసని అన్నారు. తన గురువు నారాయణమూర్తి ద్వారా ఫౌండేషన్ ఏర్పడిందని ఆయన తెలిపారు. నగరంలోని 15 పాఠశాలలను అభివృద్ధి చేసే విధంగా పలువురు దాతలు సహకారం తీసుకోవడం జరిగిందన్నారు. అందులో పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీదా మస్తాన్ రావు, డి ఎస్ ఆర్ కన్స్ట్రక్షన్స్ నుంచి సుధాకర్ రెడ్డి, డాక్టర్ భాస్కర్, సీఎం రమేష్, రెడ్డి ల్యాబ్స్,, టీవీఎస్ కంపెనీ నుండి సహకారం తీసుకోవడం జరిగిందన్నారు. నెల్లూరు నగరంలో సుమారు 200 కోట్ల రూపాయలతో పాఠశాలలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. తాను చదివిన విఆర్ పాఠశాల అభివృద్ధికి తన కూతురు షరిణీ, ఎన్సిసి గ్రూపులు సహాయ సహకారాలు అందించారు అన్నారు. అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ పాఠశాలను కూడా తన కూతురు షరిణీ సహాయంతో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. నారాయణ విద్యాసంస్థలలో సుమారు ఏడు లక్షల మంది విద్యను అభ్యసిస్తున్నారని 50 వేల మంది వరకు ఉద్యోగస్తులు ఉన్నారని ఆయన తెలిపారు. ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుకు 20 కోట్ల రూపాయల వరకు ఖర్చు అవుతుందని దానిని ఎన్సిసి గ్రూపు డిజైన్ చేసిందని ఆయన తెలిపారు. కావలసిన నిధులను సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా సమకూర్చడం జరుగుతుందన్నారు. పది రోజుల క్రితం రోడ్డు మార్గాన్ని వెళుతూ అబ్దుల్ అజీజ్ తో ఈ డివిజన్ అభివృద్ధిపై చర్చించడం జరిగింది అన్నారు. స్కూలు ఏర్పాటుకు స్థానిక శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సహకారం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమానికి లిఅధ్యక్షత వహించిన వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూఎప్పటినుంచో నిరాదరణకు గురై ఉన్న స్థలంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. దీనికి సంబంధించిన నిధులను సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మంత్రి నారాయణ సమకూర్చడం జరుగుతుందని ఆయన తెలిపారు. పేద బిడ్డల భవిష్యత్తు విద్యతో సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ఆస్తులు విషయంలో తేడాలు ఉండవచ్చు కానీ విద్య విషయంలో అందరు సమానమేనని ఆయన అన్నారు.లిఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వక్ఫ్ స్థలంలో ఇంటర్ నేషనల్ స్కూల్ నిర్మించాలన్న ఆలోచన చాలా గొప్పదని..అబ్దుల్ కలాం పేరు పెట్టడం అభినందనీయమన్నారు.మైనారిటీలు అంటే సీఎం చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక అభిమానం అన్నారు..లిఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూనెల్లూరు ప్రజలకి మంత్రి నారాయణ ఇచ్చినవరం వక్ఫ్ స్థలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు అని...మంత్రి నారాయణ సిటీ నియోజకవర్గానికి శాశ్వత ఎమ్మెల్యే అని తెలిపారు..వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరుకి శాశ్వత ఎంపీ అని.. వీఆర్ హైస్కూల్ ని అత్యద్భుతంగా తీర్చిదిద్దారన్నారు..చంద్రబాబు నాయుడు హయాంలోనే బారాషహీద్ దర్గా అభివృద్ధి చెందిందని..రూరల్ లో వైఎస్సార్సీపీ పాలనలో గురుకుల పాఠశాల అభివృద్ధి అటకెక్కిందన్నారు.. దాని అభివృద్ధికి 10 కోట్ల నిధులు సమకూర్చాలని కోరుతున్నాని.. విద్యార్థి నేతగా ఉన్నప్పటి నుంచే నారాయణ సార్ నాకు తెలుసు అని..తొలిచందాగా నాకు 25 రూపాయలు ఇచ్చారన్నారు..పేదరికం గురించి నారాయణ సార్ కి తెలిసినట్టు నెల్లూరులో ఏ రాజకీయనేతకు తెలీదన్నారు..మంత్రి నారాయణ ,ఎంపీ వేమిరెడ్డి కుటుంబాల ప్రజా సేవ అజరామరం అని తెలియజేశారు..లిఇంఛార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా స్కూల్ సిద్ధం కాబోతుందని..పేదలకోసం మంచి ఆలోచన చేసిన మంత్రి నారాయణ సార్ కి ధన్యవాదాలు తెలిపారు..లినుడా చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ అబ్దుల్ కలాం పేరుతో ఇంటర్ నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయటం సంతోషకరంగా ఉందని..సిటీ లోని ప్రభుత్వ హైస్కూల్స్ రూపు రేఖలు మార్చేస్తున్న మంత్రి నారాయణ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శాసనమండ మాజీ ఛైర్పర్సన్ షరీఫ్ మాట్లాడుతూ.. మైనారిటీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషిచేస్తోందని..ఎన్నడూ లేని విధముగా వక్ఫ్ స్థలంలో స్కూల్ నిర్మించటం శుభపరిణామం అని తెలిపారు..ఇదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా స్కూల్స్ నెలకొల్పాలన్నారు..

మంత్రి కూతురు పొంగూరు షరణి మాట్లాడుతూ.. మానాన్న పేద కుటుంబం నుంచి వచ్చారని..పేదల కష్టాలు నాన్నకు బాగా తెలుసన్నరు..చదువును మించిన ఆస్తిలేదన్నది నాన్న నమ్మకం అని..చదువే మా నాన్న అభివృద్ధికి దోహద పడిందన్నారు..ఎన్నికల ప్రచారంలో చాలా మంది పేదపిల్లల ఇబ్బందులు గమనించానాని..నాన్నగారు తలపెట్టిన మహాయజ్ఞంలో భాగస్వామిని కావటం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.. వీఆర్ హైస్కూల్ ఆధునీకరణలో పాలుపంచుకొన్నానాని..సిటీ లోని మరో 14 స్కూళ్ల ఆధునీకరణకు నా వొంతు సహాయ ,సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష, నగర మేయర్ రూప్ కుమార్ యాదవ్, నగరపాలక సంస్థ కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ హసీనా, మాజీ శాసనమండలి చైర్మన్ షరీఫ్, పలువురు నేతలు తదితరులు పాల్గొన్నారు...

# ఎల్వీపీఈఐ ఆధ్వర్యంలో పిల్లల్లో సీవీఐ నేత్ర సమస్యలపై అవగాహన





**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రపంచ వ్యాప్తంగా పిల్లలలో దృష్టి సమస్యలకు ప్రధాన కారణమైన వాటిలో ఒకటైన కార్టికల్/సెరిబ్రల్ విజువల్ ఇంపెయిర్‌మెంట్ (సీవీఐ) గురించి తల్లితండ్రులకు అవగాహన కలిగించు కార్యక్రమం ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్య శాల (ఎల్వీపీఈఐ) సీవీఐ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్వీపీఈఐ విజయవాడ కోడె వెంకటాద్రి చౌదరి క్యాంపస్ లోని రిహాబిలిటేషన్ థెరపిస్ట్ సైనీ జాన్ మాట్లాడుతూ కార్టికల్/సెరిబ్రల్ విజువల్ ఇంపెయిర్‌మెంట్ (సీవీఐ) అనే కంటి వ్యాధి సాధారణ నేత్ర వ్యాధుల మాదిరి కాకుండా, మెదడులోని దృశ్య సంబంధిత స్థానాలను దెబ్బతీయటం ద్వారా సంభవిస్తుందన్నారు. ఈ వ్యాధి సోకితే పిల్లలు కళ్ళు ఆరోగ్యంగాను, సాధారణంగానే ఉన్నట్లు కనిపించి నప్పటికీ, వారి దైనందిక జీవితంలో దృష్టిని సరిగా చూడలేక పోవటం, అర్థం చేసుకోవటంలో ఇబ్బంది పడటం వంటి సమస్యలు ఎదురవుతాయన్నారు. పుట్టకకు ముందు, జనన సమయంలో లేదా అటుతర్వాత మెదడు గాయం కార్టికల్/సెరిబ్రల్ విజువల్ ఇంపెయిర్‌మెంట్ (సీవీఐ) సమస్యకు కారణం కావచ్చును అన్నారు. అలాగే మెదడుకు ఆక్సిజన్/రక్తం సరఫరా లేకపోవటం, మెదడులో ఏదైనా ద్రవం పేరుకు పోవడం, తలకు తగిలిన గాయం వలన, అకాల జననం వలన కార్టికల్/సెరిబ్రల్ విజువల్ ఇంపెయిర్‌మెంట్ (సీవీఐ) సంభవించ వచ్చును అన్నారు. ఇవేవి పైకి కనిపించవు కనుక తల్లితండ్రులు పిల్లల పట్ల ఈ విషయంలో శ్రద్ధ వహించి వారి దృశ్య విషయంలోని (చూసే విధానం) లోపాలను పసిగట్టటం ద్వారా ఈ వ్యాధిని గుర్తించవచ్చును అని చెప్పారు. ఒక పరీక్ష చేసేసి ఈ కార్టికల్/సెరిబ్రల్ విజువల్ ఇంపెయిర్‌మెంట్ (సీవీఐ) వ్యాధిని గుర్తించుట సాధ్యపడదని, దీనిని గుర్తించాలంటే కొంత సమయం పడుతుంది. శిక్షణ పొందిన పీడియాట్రిక్ నేత్ర వైద్యులు, న్యూరాలజిస్ట్ లేదా సీవీఐ శిక్షణ పొందిన నిపుణులు మాత్రమే ఈ వ్యాధిని నిర్ధారించగలరన్నారు. ముందస్తు గుర్తింపు, సకాలంలో అందించే చికిత్స మెరుగైన ఫలితాలను అందిస్తాయని, సీవీఐ రిసోర్స్ సెంటర్లు పిల్లల సీవీఐ పరిధి, దృశ్య విధానం గుర్తించి స్పీచ్ & లాంగ్వేజ్ థెరపీ, ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, కాగ్నిటివ్ డెవలప్‌మెంట్ మద్దతును, బిహేవియరల్ థెరపీ వంటి సేవలను అందిస్తాయన్నారు.

ఈ సెంటర్లు కుటుంబాలు, విద్యావేత్తలు, సంరక్షకులకు ఇంట్లో, పాఠశాలలో, సమాజంలో పిల్లలకు మద్దతు ఇవ్వడానికి ఆచరణాత్మకమైన మార్గనిర్దేశం చేస్తాయని తెలిపారు. ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్య శాల (ఎల్వీపీఈఐ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాలలో పటిష్టమైన నెట్ వర్క్ కలిగి ఉన్నదన్నారు. ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్య శాల (ఎల్వీపీఈఐ) నెట్‌వర్క్‌లోని సీవీఐ రిసోర్స్ సెంటర్ల శిక్షణ పొందిన సిబ్బంది చికిత్సలు, సంరక్షణను అందిస్తారన్నారు. సీవీఐ ఉన్న పిల్లలు దృష్టి లోపాలను అధిగమించి పూర్తి స్థాయికి చేరుకునే లక్ష్యంతో తమ రిసోర్స్ సెంటర్లు సహాయపడతాయన్నారు. సీవీఐ ఉన్న పిల్లలు చదవలేక పోవటాన్ని లేక అభ్యసించుటలో ఇబ్బందులను వారి అశ్రద్ధగా భావించి నిర్లక్ష్యం చేస్తుంటారు, వారిలోని దృశ్య లోపాలను ముందుగా గుర్తించినట్లయితే వారు చదవటం, అభ్యసించటం, సంభాషించుటంలో తగిన సామర్థ్యత పెంపొందించు అవకాశం ఉంటుంది అన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ 0866-6712024 నెంబర్ లో సంప్రదించాల్సిందిగా కోరారు.

# అగ్ని ప్రమాద బాధితులకు ఐవీఎం సురేష్ సహాయం

### చదువు మానేసిన యువతికి విద్యాభ్యాసం కొనసాగిస్తే సహాయం చేస్తామని భరోసా



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** అగ్ని ప్రమాద బాధితులకు ఐవీఎం సురేష్ అండగా నిలిచారు. ఆదివారం చల్లపల్లి మండలం పురిటిగడ్డ గ్రామంలోని ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ హోంలో రెండు అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు సహాయం అందచేశారు. చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ రామానగరంలో ఇటీవల రెండు వేర్వేరు అగ్నిప్రమాదాల్లో తోటవారిబజారులో నివసించే చిరువ్యాపారి వెలగం అనురాధ, కుమ్మర్ల బజారులో నివసించే ఆటో డ్రైవర్ యర్రారపు వీరాంజనేయులు కుటుంబాలు నివసించే తాటాకు పైకప్పు కలిగిన రెండు పూరిళ్లు కాలిపోయాయి. ఆదివారం పురిటిగడ్డలోని ఐవీఎం హోంలో ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ - రోజా దంపతులు రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందచేశారు. అనురాధ ఆమె ఇద్దరు కుమార్తెలతో కలిసి జీవిస్తున్న పూరిల్లు పునర్నిర్మించుకునేందుకు రూ.20వేలు ఆర్థిక సహాయం, రూ.5వేలు విలువ కలిగిన నూతన వస్త్రాలు, నిత్యావసర సరుకులు అందచేశారు. ఆర్థిక పరిస్థితి కారణంగా చదువు నిలిపివేసిన అనురాధ కుమార్తె జ్ఞానశ్రీ మళ్ళీ చదువు పునఃప్రారంభిస్తే, తమవంతు సహకారం అందిస్తామని సురేష్ - రోజా దంపతులు భరోసా ఇచ్చారు. యర్రారపు వీరాంజనేయులు తన భార్యాపిల్లలతో కలిసి నివసిస్తున్న పూరిల్లు పునర్నిర్మించుకునేందుకు ఐవీఎం సురేష్ - రోజా దంపతులు రూ.20వేలు ఆర్థిక సహాయం, రూ.5వేలు విలువ కలిగిన నూతన వస్త్రాలు, నిత్యావసర సరుకులు అందచేశారు. తమకు సహాయం అందచేసిన ఐవీఎం సురేష్ - రోజా దంపతులకు అనురాధ, ఆమె కుమార్తె, వీరాంజనేయులు దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

# శరణుఘోషతో మార్మోగిన గన్నవరం

### అయ్యప్ప స్వామి కృపతో శబరిమల యాత్ర ప్రారంభం



**గన్నవరం, జనవరి 4, మేజర్ న్యూస్ :** ధర్మం, నిష్ఠ, బ్రహ్మచర్యానికి ప్రతీకగా నిలిచిన శబరిమల అయ్యప్ప స్వామి అనుగ్రహంతో గన్నవరం గౌడపేట రామాలయం ఆధ్యాత్మిక కాంతులతో వెలిగిపోయింది. "స్వామియే శరణం అయ్యప్ప" అనే పవిత్ర శరణుఘోషల మధ్య ఆదివారం ఇరుముడి కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ముక్కు సుబ్బారావు గురుస్వామి, మోదుగు మూడి శ్రీనివాసరావు గురుస్వాముల పవిత్ర మార్గదర్శకత్వంలో 45 మంది అయ్యప్ప స్వాములు దీక్షా నియమాలను పాటిస్తూ, శుద్ధమనస్సుతో ఇరుముడులు ధరించారు. తెల్లవారుజామున 6 గంటలకు ప్రారంభమైన ఈ పుణ్యకార్యక్రమం మధ్యాహ్నం 12.30 గంటల వరకు అఖండ భక్తితో కొనసాగింది. ఇరుముడి ధరించడం అంటే త్యాగం, సమర్పణ, సహనం అనే మానవ విలువలను ఆచరణలో పెట్టడమేనని భక్తులు తెలిపారు. అయ్యప్ప స్వామి బోధించిన సర్వమత సమానత్వం, కులమత భేదాలు లేని ఆధ్యాత్మిక మార్గం ఈ కార్యక్రమం ద్వారా మరొకసారి ప్రతిఫలించింది. ఇరుముడులు దర్శించుకోవడానికి వచ్చిన భక్తులతో గ్రామం మొత్తం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించి, "అన్నదానం మహాదానం" అనే వేదవాక్యానికి సార్థకత చేకూర్చారు. అనంతరం అయ్యప్ప స్వాములందరూ పరమభక్తితో శబరిమల యాత్రకు బయలుదేరగా, అయ్యప్ప స్వామి కృపతో ఈ యాత్ర సుఖశాంతులతో పూర్తవాలని గ్రామస్తులు, భక్తులు ఆకాంక్షించారు.



### శబరికి బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు గ్రామానికి చెందిన 80 అయ్యప్ప స్వాములు ఆదివారం శబరిమలైకు బయలుదేరారు 41 రోజుల దీక్షల అనంతరం స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వాములకు ఇరుముడి కట్టారు అయ్యప్ప స్వామికి ముడుపులు చెల్లించేందుకు పలువురు భక్తులు స్వాములకు కానుకలు ఇచ్చారు ఆలయం వద్ద 2.000 మందికి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.

## హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గొర్రెపాటి సుధా ఎన్నిక



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో కార్యకలాపాలు కొనసాగిస్తున్న హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడ నగరానికి చెందిన గొర్రెపాటి సుధా మహిళా విభాగంకి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించినట్లు హెడ్ సంస్థ చైర్మన్ మాధవ్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గొర్రెపాటిసుధా పత్రిక ప్రతినిధులతో మాట్లాడుతూ తన మీద నమ్మకం ఉంచి తనను నియమించినందుకు చైర్మన్ మాధవ్ కు తన నియామకానికి కృషిచేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరకొండ సతీష్, వేమూరి నాగేశ్వరరావు, కంభంపాటి మాధవి కు ధన్యవాదాలు తెలిపారు. తన శక్తి మేరకు సంస్థ ఎదుగుదలకు కృషి చేస్తానని, బాధితులకు అండదండగా ఉంటానని, బాధితులకు న్యాయం చేసే విధంగా పోరాటం చేస్తానని, హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరఫున మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని తెలిపారు. ఈ పదవి స్వీకరించినందుకుగాను సామాజిక బాధ్యత మరింత పెరిగిందని వెల్లడించారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు, స్థానిక ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని నూతనంగా నియమితులైన వర్కింగ్ ప్రెసిడెంట్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రేస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ



**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** మండలంలోని కేతన కొండ గ్రామంలోని గ్రేస్ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆదివారం నాడు ఆవిష్కరించారు. గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ మోగులూరి ఎలిషా మాట్లాడుతూ ఈ 2026 నూతన సంవత్సరములో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, ఈ నూతన సంవత్సరము ప్రారంభం మొదలుకొని సంవత్సర అంతము వరకు దేవుని దివ్యమైన కాపుదల భద్రత అందరికీ ఉండాలని కోరారు. ప్రపంచ దేశాలలో శాంతి, సమాధానము ఉండాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, దేశము క్షేమముగా ఉండాలని, రైతులు సంతోషంగా ఉండాలని, పంటలు బాగా పండి దిగుబడి రావాలని ఆశించారు. రాష్ట్ర ప్రభుత్వాల కొరకు, నాయకులు, అధికారుల కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ నూతన సంవత్సరములో ప్రజలందరూ ప్రేమతత్వం, సహోదర భావంతో, నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే ఏసుక్రీస్తు మాటను పాటిస్తూ, తోటి వారికి చేతనైన సహాయము చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ సుమలత, పెద్దలు దేవిడ్ రాజు, బెనర్జీ, అమర్లింగేశ్వరరావు, ప్రభుదాస్, హరీష్, సత్య సాగర్, చంటి, విశ్వాసులు పాల్గొన్నారు.

## సాంఘిక కార్యకలాపాలు చట్టరీత్యా నేరం

**ఎస్ఐ చాణక్య**



**కోడూరు మేజర్ న్యూస్ :** కోడిపందాలు గుండాట పేకాటలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించరాదని కోడూరు ఎస్ఐ చాణిక్య హెచ్చరించారు ఆదివారం గత ఏడాది కోడి పందాలు నిర్వహించిన స్వాతంత్ర పురం తదితర ప్రాంతాలను గుర్తించి అక్కడ హెచ్చరిక బ్యానర్లు ఏర్పాటు చేసి ఆ ప్రాంతాన్ని ట్రాక్టర్లతో దగ్గరుండి దున్నించారు ప్రజలు శాంతియుతంగా ఆనందంగా సంక్రాంతి పండుగను చట్టా రీత్యా కార్యకలాపాలను జరుపుకోకూడదని హెచ్చరించారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు **ఎన్.వెంకట్,** ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999